క్లుప్తంగా

92.1 శాతం పింఛన్ల పంపిణీ

కరప: మండల పరిధిలో గురువారం సాయంత్రానికి 92.1 శాతం పింఛన్ల పంపిణీ జరిగిందని ఎంపీడీఓ ఎం.అనుపమ తెలిపారు. మండలంలోని 23 గ్రామపంచాయతీల పరిధిలో పింఛన్‌దారులు 11,255 మంది ఉండగా 10,366 మందికి గ్రామ సచివాలయం సిబ్బంది, వీఆర్వోలు తదితర ప్రభుత్వోద్యోగులు లబ్ధిదారుల ఇంటికెళ్లి పింఛన్ ఇచ్చారన్నారు. ఈఓ పీఆర్డీ ఎస్వీ శ్రీనివాసరావు, గ్రామ కార్యదర్శుల పర్యవేక్షణలో పింఛన్లు అందజేశారన్నారు.

కార్మికుడికి వితరణ

నాగమల్లితోట జంక్షన్(కాకినాడ సిటీ): అనారోగ్యంతో బాధపడుతున్న స్థానిక శ్రీరాంనగర్‌కు చెందిన కార్మికుడు శ్రీనివాస్‌కు సానా సతీష్ ఫౌండేషన్ చైర్మన్ హరీష్ గురువారం నిత్యావసర సరకులు అందజేశారు. మెరుగైన వైద్యానికి ఫౌండేషన్ తరఫున కృషిచేస్తానని హరీష్ పేర్కొన్నారు.

అవాస్తవాల ప్రచారం తగదు

బోట్‌క్లబ్: మాజీ ఎమ్మెల్యే సత్తి సూర్యనారాయణరెడ్డి అవాస్తవాలను ప్రచారం చేస్తున్నారని అనపర్తి ఎమ్మెల్యే నల్లిమిల్లి రామకృష్ణారెడ్డి అన్నారు. స్థానిక బీజేపీ కార్యాలయంలో గురువారం ఆయన విలేకర్ల సమావేశంలో మాట్లాడారు. పెదపూడి మండలం దోమాడలో ఒక లేఅవుట్ విషయంలో కూటమి నాయకులు ఐదు కుటుంబాలను ఖాళీ చేయించి ఇబ్బందులు పెడుతున్నారని తప్పుగా ప్రచారం చేస్తున్నారన్నారు. ఈ విషయంలో తమకు ఎవరికీ సంబంధం లేదన్నారు. వైఎస్సార్ సీపీ హయాంలోనే లే-అవుట్‌కు సంబంధించిన అన్ని అనుమతులు తీసుకున్నారన్నారు. ఆర్‌అండ్‌బీ భూమిని ఆక్రమించుకుని నివశిస్తున్న ఐదు కుటుంబాలను ఖాళీ చేయించాలని లే- అవుట్ యజమానులు ప్రభుత్వానికి దరఖాస్తు చేసుకొంటే అధికారులు ఖాళీ చేయించారన్నారు. ఈ ఐదు కుటుంబాలకు వైఎస్సార్ సీపీ హయాంలో ఇళ్ల పట్టాలు సైతం మంజూరు చేశారని అన్నారు. సమావేశంలో బీజేపీ జిల్లా అధ్యక్షులు బిక్కిన విశ్వేశ్వరరావు, అనపర్తికి చెందిన కూటమి నేతలు పాల్గొన్నారు.

కాకినాడ అధికారుల ఫోన్ నెంబర్లు

మున్సిపల్ అధికారులు	
కమిషనర్	9100945696
అదనపు కమిషనర్	9849907096
డిప్యూటీ కమిషనర్	9949921555
ఏసీపీ	9989743049
ఎంహెచ్‌వో	9949432320
ఎస్ఈ	9959988639
మేనేజర్	7093519888
టీపీఆర్వో	9701385284
అకౌంట్ ఆఫీసర్	9849907084
సిటీ మిషన్ మేనేజర్	7901610084
పంచాయతీ అధికారుల ఫోన్ నెంబర్లు	
డివిజనల్ పంచాయతీ అధికారి	9849903188
ఫుడ్ ఇన్‌స్పెక్టర్	9494297564
ఆర్‌డబ్ల్యూఎస్ ఈఈ	9100121109
జిల్లా వ్యవసాయశాఖాధికారి	8331056483
దేవదాయశాఖ డివిజన్ ఇన్‌స్పెక్టర్	9290145126
గృహ నిర్మాణశాఖ డీఈ	7093930577
పశుసంవర్ధకశాఖ జేడీ	9989932835
డీసీసీబీ జీయం	8341208227
జిల్లా సహకారశాఖ అధికారి	9100109168
జీజీహెచ్‌లో ముఖ్యమైన ఫోన్ నంబర్లు	
సూపరింటెండెంట్	98499 03870, 0884 2302001
సీఎస్ ఆర్ఎంవో	98499 03871
డీసీఎస్ ఆర్ఎంవో	98499 03871
ఆర్ఎంవో	0884 2302003
డిప్యూటీ కలెక్టర్, అడ్మినిస్ట్రేటర్	0884 2302002
అసిస్టెంట్ డైరెక్టర్ (ఏడీ)	98499 03873, 0884 2302004
పోలీస్ అవుట్‌పోస్ట్	83329 57924
అత్యవసర విభాగం	0884 2302021
బ్లడ్ బ్యాంక్	0884 2302009
మెడికల్ రికార్డ్స్ సెక్షన్ (ఎంఆర్‌డీ)	0884 2302018

కరప మండల అధికారుల ఫోన్‌నంబర్లు

ఎంపీడీఓ	9346790319
తహసీల్దార్	9849903908
ఈఓ పీఆర్ ఆర్డీ	9849352293
మండల ఇంజనీరింగ్ అధికారి	8886865417
మండల వ్యవసాయాధికారి	8331056589
ఎంఈఓ-1	8008293994
ఎంఈఓ-2	8919940656
హౌసింగ్ ఏఈఈ	7093930450
ఉపాధిపథకం ఏపీఓ	7093998259
వెలుగు ఏపీఓం	9959989273
ఎలక్ట్రికల్ ఏఈ	9440812638
ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈఈ	9603007219
ఇరిగేషన్ ఏఈఈ	9704651826
డ్రెయినేజ్‌శాఖ ఏఈఈ	9963744219
ఆర్‌అండ్‌బి ఏఈఈ	9440818530
కరప పీహెచ్‌సీ డాక్టర్	8096940176
వేళంగి పీహెచ్‌సీ డాక్టర్	9962553545
పశుసంవర్ధకశాఖ ఏడీఏ	9490047668
నడకుదురు వెటర్నరీడాక్టర్	9652547579
వేళంగి వెటర్నరీ డాక్టర్	8332973558
అరట్లకట్ట వెటర్నరీ డాక్టర్	9494671642
ఫిషరీస్ అసిస్టెంట్ ఇన్‌స్పెక్టర్	9704512131
ఐసీడీఎస్ సూపర్‌వైజర్	9492600313
కరప ఎస్ఐ	9440796557
తాళ్లరేవు ఎక్సైజు సీఐ	9440902407

సమాచారం

పీఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల	0884-2379480
జేఎన్‌టీయూ కళాశాల	0884-23800823
జిల్లా ఉపాధి కార్యాలయం	0884-2373270
ఐటీఐ కళాశాల	0884-2348182
ఏయూ దూరవిద్యాకేంద్ర	0884-2383788

శిబిరమే వేసవి విడిది

- సెలవులు సద్వినియోగం అయ్యేలా క్రీడా శిక్షణ
- డీఎస్‌ఏ ఆధ్వర్యంలో 'శాప్' నిర్వహణ
- అర్బన్, రూరల్ ప్రాంతాల్లో 25 శిబిరాలు
- మే 31 వరకు పిల్లలకు పండగే పండగ



కాకినాడ డీఎస్ఏ ముఖద్వారం

నాగమల్లితోట జంక్షన్ (కాకినాడ సిటీ): వేసవి సెలవులంటే అమ్మమ్మ ఊరికో.. నానమ్మ ఊరికో వెళ్లి అన్నదమ్ములతో.. అక్కచెల్లెళ్లతో.. బావలు, లేదా మరదళ్లతో సరదాగా గడపడం ఒకప్పటి మాట. కాలం మారుతోంది. ఉమ్మడి కుటుంబాలు సూక్ష్మమైపోతున్నాయి. ఎవరి బాదరబందీ వాళ్లది. దీంతో ఆ ప్రయాణాలూ తగ్గిపోయాయి. దీంతో ఇళ్లలో పిల్లల అల్లరి భరించలేకో.. భవిష్యత్‌లో పనికొస్తుందనో కొందరు.. ముందు చూపుతో ఏదో ఒక కోర్సుల్లో చేరుస్తూ మరికొందరు పిల్లల దృష్టి ఆటల నుంచి మరలుస్తున్నారు. ఈ క్రమంలోనే సమ్మర్ అంటే సమ్‌థింగ్ కొత్తగా... అనే కాన్సెప్ట్‌తో పిల్లలు ఇప్పుడు ముందుకు వెళుతున్నారు. రొటీన్ లైఫ్‌కు భిన్నంగా, కాస్త వెరైటీగా ఉండే ఏదో ఒకటి నేర్చుకునేందుకు ఈ సెలవులు ఉపయోగించుకోవాలనుకుంటున్నారు. వేసవి సెలవులను ఉరికే గడిపేయకుండా తమకు నచ్చిన ఆటల్లో మెళకువలు నేర్చుకుని, ఆటపై మక్కువ, అభిరుచిని పెంచుకుని ఉత్తమ క్రీడాకారులుగా తయారు కావడం కోసం జిల్లా క్రీడాప్రాధికార సంస్థ రాష్ట్ర క్రీడప్రాధికార సంస్థ (శాప్) సహకారంతో అర్బన్, రూరల్ ప్రాంతాల్లో వేసవి క్రీడా శిక్షణ తరగతులకు ప్రణాళికలు రూపొందించింది. తల్లిదండ్రులు తమ పిల్లలను ఎక్కడ చేర్పించాలని బుర్రలు బద్దలు కొట్టుకుంటుంటే మీ చిచ్చుబుడ్లను అక్కడ వదిలేయండి. ఇక ఎలా పేలతాయో చూసి మీరూ ఎంజాయ్ చేయండి అంటున్నారు నిర్వాహకులు. వివరాల్లోకి వెళితే కాకినాడ ఎస్ఎఫ్‌సీఎస్ రోడ్‌లోని జిల్లా క్రీడాప్రాధికార సంస్థ ఆధ్వర్యంలో జిల్లా క్రీడామైదానంతో పాటు అర్బన్, రూరల్ ప్రాంతాల్లో గురువారం నుంచి 25 వేసవి ప్రత్యేక క్రీడా శిక్షణ శిబిరాలు ప్రారంభమయ్యాయి. ఈ శిబిరాల్లో చేరేందుకు 14 ఏళ్లలోపు బాల, బాలికలు అర్హులు. వీరికి నిత్యం ఉదయం 6 నుంచి 8.30 వరకు, సాయంత్రం 4 నుంచి 6.30 వరకు శిక్షణ అందిస్తారు.


క్రికెట్ నెట్స్‌లో శిక్షణ అందిస్తున్న దృశ్యం (ఫైల్)

జిల్లా క్రీడామైదానంలో కాకినాడ క్రీడా మైదానం, రూరల్ ప్రాంతాల్లో శిక్షణ అందించే క్రీడాంశాలు:
షటిల్‌బ్యాడ్మింటన్, టెన్నిస్, అథ్లెటిక్స్, స్క్వాష్, రైఫిల్ షూటింగ్, జుడో, తైక్వాండో, జిమ్నాస్టిక్స్, స్విమ్మింగ్, క్రికెట్, టేబుల్ టెన్నిస్, బాల్‌బ్యాడింటన్, వెయిట్‌లిఫ్టింగ్, యోగా, ఫుట్‌బాల్, బాస్కెట్‌బాల్ క్రీడల్లో శిక్షణ అందించనున్నారు.

రూరల్ శిబిరాలకు రూ.7 వేలు
ఈ ఏడాది నిర్వహించే వేసవి క్రీడా శిక్షణ శిబిరాల్లో రూరల్ ప్రాంతాల్లో నిర్వహించే శిబిరాలకు ఒక్కొక్కదానికి రూ.7 వేలు అందించనున్నారు. వీటిలో రూ.5 వేలు క్రీడాపరికరాలకు, రూ.1500 క్రీడా శిక్షకునికి, రూ.500 శిబిరం నిర్వహణకు (వాటర్; ముగ్గు తదితర అంశాలకు) అందించనున్నారు. క్రీడా పరికరాలను డీఎస్ఏ తరఫున ఇచ్చేందుకు ఏర్పాట్లు చేశారు. ప్రభుత్వ రుసుములు ఇలా ఈ వేసవి శిక్షణ శిబిరాలలో క్రికెట్, స్విమ్మింగ్, బ్యాడ్మింటన్‌కు రుసుము చెల్లించాల్సి ఉంటుంది. అయితే ప్రభుత్వ పాఠశాల్లో చదివే పిల్లలకు, దారిద్ర్య రేఖకు దిగువన ఉన్న పిల్లలకు, రాష్ట్ర, జాతీయస్థాయిలో ప్రతిభ గల క్రీడాకారులకు ఉచితంగా అందించనున్నారు. శిక్షణ పూర్తిచేసిన అందరికీ డీఎస్ఏ తరఫున ప్రోత్సాహక సర్టిఫికెట్లు అందజేయనున్నారు.

శిబిరంలో వెయ్యి మందికి శిక్షణ



ఈఏడాది శాప్ సహకారంతో కాకినాడ డీఎస్ఏ ఆధ్వర్యంలో కాకినాడ జిల్లా క్రీడామైదానంలో వివిధ క్రీడల్లో 17 వేసవి క్రీడాశిక్షణా శిభిరాలు నిర్వహణకు ఏర్పాట్లు చేశాం. శిక్షణకు అవసరమైన క్రీడాసమాగ్రిని కూడా అందిస్తున్నాము. సుమారు 1000 మంది వరకు ఈ శిబిరాల్లో వివిధ క్రీడల్లో ఓనమాలు నేర్చుకుంటారని అంచనావేస్తున్నాం.

– శ్రీనివాస్ కుమార్, డీఎస్‌డీఓ, కాకినాడ డీఎస్ఏ

శిక్షణను సద్వినియోగం చేసుకోండి : కలెక్టర్ షణ్మోహన్


డీఎస్ఏలో జరిగిన వేసవి క్రీడాశిక్షణ శిబిరం ప్రారంభ కార్యక్రమంలో మాట్లాడుతున్న కలెక్టర్

విద్యార్థులు వేసవి క్రీడా శిక్షణ శిబిరాలను సద్వినియోగం చేసుకుని ఉత్తమ క్రీడాకారులుగా తయారుకావాలని కలెక్టర్ షణ్మోహన్ సగిలి పేర్కొన్నారు. గురువారం జిల్లా క్రీడాభివృద్ధి మండలి ఆధ్వర్యంలో జిల్లా క్రీడా మైదానంలో జిలాస్థాయి వేసవి క్రీడాశిక్షణ శిబిరాన్ని ప్రారంభించారు. డీఎస్‌డీఓ బి.శ్రీనివాస్ కుమార్ అధ్యక్షతన ఎమ్మెల్సీ కర్రి పద్మశ్రీ, సివిల్ సప్లయిస్ కార్పొరేషన్ చైర్మన్ తోట సుధీర్ అతిథులుగా, ముఖ్య అతిథిగా కలెక్టర్ హాజరయ్యారు. కాకినాడ జిల్లా వ్యాప్తంగా 50 శిబిరాలు నిర్వహిస్తున్నామన్నారు. అనంతరం కలెక్టర్ ఇన్‌చార్జిలకు క్రీడాపరికరాలు అందజేశారు. కార్యక్రమంలో జిల్లా పీఈటీ సంఘ అధ్యక్షుడు రవిరాజు, స్కూల్‌గేమ్స్ కార్యదర్శి జార్జి, డీఎస్ఏ కోచ్‌లు సతీష్, సమీర్, రుద్ర, వివిధ క్రీడాసంఘాల ప్రతినిధులు, క్రీడాకారులు పాల్గొన్నారు.


ప్రపంచ రికార్డు సాధించిన యోగ సాధకులకు ప్రశంసా పత్రాలు అందిస్తున్న కలెక్టర్ షణ్మోహన్

వరల్డ్ రికార్డు భాగస్వాములకు ప్రశంసా పత్రాలు
కాకినాడ క్రైం: ఈ నెల 7వ తేదీన అరకులో 21800 మంది 108 సూర్యనమస్కారాల ప్రపంచ రికార్డులో కాకినాడకు చెందిన 34 మంది యోగా సాధకులు భాగస్వామ్యులయ్యారు. స్థానిక డీఎస్ఏ మైదానంలో యోగా కోచ్ ఎస్. ఇందిరాదేవి ఆధ్వర్యంలో వారికి కలెక్టర్ ప్రశంసా పత్రాలు అందజేశారు. ప్రపంచ రికార్డులో భాగస్వామ్యం కావడం జిల్లాకే గర్వకారణమని కొనియాడారు. కార్యక్రమంలో యోగా కోచ్ సత్యనారాయణరాజు, నేషనల్ యోగా జడ్జి వీవీఎస్ మూర్తి, ఇండియన్ యోగా ఫెడరేషన్ రాష్ట్ర ఇన్‌చార్జి సత్యప్రియ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నిర్వహించిన తైక్వాండో సమ్మర్ క్యాంప్ ప్రారంభోత్సవంలో కోచ్, తైక్వాండో అసోసియేషన్ జిల్లా కార్యదర్శి, ఇంటర్నేషనల్ రిఫరీ బి.అర్జున్‌రావును కలెక్టర్ సత్కరించారు.

ఉత్తమ విద్యార్థులకు కలెక్టర్ సత్కారం


తేజశ్రీ, లోకేష్‌లను, వారి తల్లిదండ్రులను సత్కరిస్తున్న కలెక్టర్ షణ్మోహన్, పక్కన ఎంఈఓ సత్యనారాయణ

కాకినాడ సిటీ: పదో తరగతి ఫలితాల్లో 594 మార్కులు సంపాదించి జిల్లాలో ప్రథమ స్థానంలో నిలిచిన రైతుబిడ్డ, సంపర జెడ్పీ ఉన్నత పాఠశాల విద్యార్థిని పీవీవీఎస్ఎల్ తేజశ్రీని కలెక్టర్ షణ్మోహన్ గురువారం కలెక్టరేట్‌లో సత్కరించారు. ఈ సందర్భంగా హెచ్ఎం త్రిమూర్తులను గ్రామపెద్దలు, ఉపాధ్యాయులు అభినందించారు. అనంతరం ప్రాంతీయ సంయుక్త సంచాలకులు జోన్-2 నాగమణి సంపర ఉన్నత పాఠశాల టాపర్స్ పీవీవీఎస్‌యల్ తేజశ్రీతో పాటు బత్తిన దీపిక (572), బొచ్చే వీరమోహన్‌లక్ష్మి (556)లను సత్కరించారు. పాఠశాల విద్యాభివృద్ధికి సహకరిస్తున్న సంపర ఎంప్లాయిస్ అసోసియేషన్ సేవలను కొనియాడారు. కార్యక్రమంలో డీఈవో పిల్లి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

కరప విద్యార్థి లోకేష్‌కు..
కరప: పదో తరగతి పరీక్షా ఫలితాల్లో మండలం ఫస్ట్ వచ్చిన విద్యార్థులు, వారి తల్లిదండ్రులను కలెక్టర్ షణ్మోహన్ కలెక్టరేట్‌లో సత్కరించారు. విద్యార్థులకు రూ.10 వేలు ప్రోత్సాహక బహుమతిగా అందజేసినట్టు ఎంఈఓ-2 పి.సత్యనారాయణ తెలిపారు. అందులో భాగంగా కరప విద్యార్థి తోట లోకేష్‌కు అందజేసినట్టు ఆయన తెలిపారు.

ధ్యానంతో మనశ్శాంతి

బోట్‌క్లబ్: ధ్యానంతో మనశ్శాంతి లభిస్తుందని బ్రహ్మ ధ్యాన సత్సంగ్ జిల్లా అధ్యక్షులు ఆవుపాటి వీరబాబు అన్నారు. గురువారం స్థానిక మహర్షి సాంబమూర్తి దివ్యాంగ పాఠశాల్లో బ్రహ్మధ్యాన సత్సంగ్ ఆధ్వర్యంలో వేసవి శిక్షణ శిబిరం నిర్వహించారు. ఈ శిబిరంలో ప్రతీ రోజు విద్యార్థులకు ధ్యానం, జపం, ధర్మ చర్చలు నిర్వహించనున్నట్టు తెలిపారు. ధ్యానం వల్ల నియమబద్ధత, భక్తి, ఆత్మ విచారణ వంటి గుణాలు పెంపొందుతాయన్నారు. అనంతరం సత్సంగ్ వ్యవస్థాపక అధ్యక్షులు పేరపు నాగ గౌతమ్ విద్యార్థులకు ధర్మ గ్రంథాలు, పౌష్టికాహారం అందించారు.

ప్రిన్సిపల్ సెక్రటరీ పర్యటన


కాకినాడ క్రైం: మహిళా, శిశు, విభిన్న ప్రతిభావంతులు, వయోవృద్ధుల సంక్షేమ శాఖ రాష్ట్ర ప్రిన్సిపల్ సెక్రటరీ ఎ.సూర్యకుమారి గురువారం రాత్రి కాకినాడలో ఆకస్మిక తనిఖీలు చేపట్టారు. జీజీహెచ్‌లో ఉన్న వన్ స్టాప్ సెంటర్ సహా విద్యుత్ నగర్‌లో ఉన్న శిశు గృహను తనిఖీ చేశారు. పలు రికార్డులు పరిశీలించారు. సేవల్లో నాణ్యతను మరింత పెంచేందుకు పలు కీలక సూచనలు చేశారు.

వేసవి విజ్ఞాన తరగతులకు విశేష స్పందన


వేసవి తరగతుల్లో మాట్లాడుతున్న సంస్థ కార్యదర్శి ప్రసాద్

నాగమల్లితోట జంక్షన్ (కాకినాడ సిటీ): గ్రంథాలయ సంస్థ ఆధ్వర్యంలో జిల్లా గ్రంథాలయ ఆవరణలో నిర్వహిస్తున్న వేసవి విజ్ఞాన తరగతులకు విశేష స్పందన లభించిందని సంస్థ కార్యదర్శి వీఎస్ఎస్‌వీ ప్రసాద్ తెలిపారు. గురువారం పుస్తక పఠనం నిర్వహించారు. అనంతరం కమ్యూనికేషన్ స్కిల్స్, పర్సనాలిటీ డెవలప్‌మెంట్‌పై శిక్షణ అందించారు. జనరల్ నాలెడ్జ్‌పై క్విజ్ నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో నోరి బలరామకృష్ణ, కె.కిషోర్, రాజు, అరుణ, నాగేంద్రకుమార్ తదితరులు పాల్గొన్నారు.

పాఠశాల అభివృద్ధికి రూ.40 వేల విరాళం


పాఠశాలలో హెచ్ఎం, కమిటీ సభ్యులకు విరాళాల చెక్‌ను అందజేస్తున్న దాతలు

కరప: మండలం అరట్లకట్టలోని మండల ప్రజాపరిషత్ ప్రాథమిక పాఠశాలలోని డిజిటల్, కంప్యూటర్ తరగతి గదుల ఆధునీకరణకు ఇద్దరు దాతలు రూ.40 వేలు విరాళంగా ఇచ్చారు. అరట్లకట్ట పూర్వవిద్యార్థి ప్రత్తిపాటి ఆదిరాజు రూ.30 వేలు, గొడ్డటిపాలెం గ్రామానికి చెందిన మరో పూర్వ విద్యార్థి రూ.10 వేలు వంతున విరాళాలు ఇచ్చారు. ఆ విరాళాల చెక్‌లను హెచ్ఎం ఎస్.విశ్వేశ్వరరావు, పీఎంసీ చైర్మన్ గుడాల లోవరాజు, కో ఆప్టెడ్ సభ్యుడు గంటా వీరన్నచౌదరిలకు గురువారం దాతలు అందజేశారు.

అరుణ పతాక రెపరెపలు

- ఉత్సాహంగా మేడే వేడుకలు
- కార్మికుల ర్యాలీలు



వేళంగిలో మాట్లాడుతున్న ఐఎఫ్‌టీయూ నాయకులు

కాకినాడ రూరల్: అంతర్జాతీయ కార్మిక దినోత్సవాన్ని మండలంలో గురువారం ఘనంగా నిర్వహించారు. భవన నిర్మాణ, రిక్షా, ఆటో, పరిశ్రమల్లో పనిచేసే, వివిధ సంఘాల్లోని కార్మికులు ఎర్ర జెండాలు ఎగరేసి ఐక్యత చాటుకున్నారు. చీడిగలో సీఐటీయూ ఆధ్వర్యంలో కార్పెంటర్స్ యూనియన్ అధ్యక్షుడు జంగా రాధాకృష్ణ ఎర్ర జెండా ఎగురవేయగా, ప్రజా సంఘాల కన్వీనర్ జుత్తుక శ్రీనివాసరావు ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో సీఐటీయూ నాయకుడు పెద్దింశెట్టి రామకృష్ణ, తదతరులు పాల్గొన్నారు. తూరంగిలో కమ్యూనిస్టు అమరవీరుల స్మారక స్థూపాన్ని ఆవిష్కరించగా, కార్మిక నేత కర్రి నాగేశ్వరరావు అరుణ పతకాన్ని ఎగరవేశారు. అమరుల చిత్రపటాలకు సీపీఎం నాయకులు పెద్దింశెట్టి రామకృష్ణ, కాలెపు వీరబాబు, కృష్ణాజీరావు, శీరం సూర్యనారాయణ, అంకం సుబ్రహ్మణ్యం తదితరులకు నివాళులర్పించారు.

సీఐటీయూ ఆధ్వర్యంలో బైక్ ర్యాలీ:
సీఐటీయూ ఆధ్వర్యంలో మండలంలోని వలసపాకల సుందరయ్య కాలనీ నుంచి వలసపాకల, రమణయ్యపేట, వాకలపూడి, సూర్యారావుపేట, తమ్మవరం, తిమ్మాపురం, పండూరు, పెనుమర్తి, సర్పవరం తదితర గ్రామాలలో పారిశ్రామిక ప్రాంతాల్లో ర్యాలీ నిర్వహించిన సీఐటీయూ జెండాలు ఆవిష్కరించారు. రూరల్ కార్యదర్శి తొట్టిపూడి రాజా, అంబటి రామకృష్ణ, కృష్ణాజీ తదితరులు పాల్గొన్నారు. వాకలపూడిలో భవన నిర్మాణ కార్మికులు ఆధ్వర్యంలో బీజేపీ జిల్లా అధ్యక్షుడు చిలుకూరి రామ్‌కుమార్, కాకినాడ పార్లమెంట్ కన్వీనరు రంబాల వెంకటేశ్వరరావు తదితరులు మేడే వేడుకలు నిర్వహించారు.

రమణయ్యపేట ఏపీఐఐసీ కాలనీలో అడబాల ట్రస్ట్ ఆధ్వర్యంలో కార్మిక నాయకుడు సుబ్బరాజు, డాక్టర్ అడ్డాల సత్యనారాయణ, అడబాల రత్నప్రసాద్, ఓం నమశ్శివాయ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మహిళా కార్మికులకు అడబాల రత్న ప్రసాద్ వస్త్రాలు పంపిణీ చేశారు.


పర్లోవపేటలో మేడే పతాకాన్ని ఆవిష్కరిస్తున్న వెంకటేశ్వర్లు

పుచ్చలపల్లికి నివాళులు
అడబాల ట్రస్ట్ ఆధ్వర్యంలో కమ్యూనిస్టు నేత కామ్రేడ్ పుచ్చలపల్లి సుందరయ్య జయంతిని పురస్కరించుకుని ఆయన చిత్రపటానికి రమణయ్యపేటలో నివాళులర్పించారు. గ్రంథాలయ సంస్థ విశ్రాంత ఉద్యోగి చింతపల్లి సుబ్బారావు మాట్లాడుతూ నిరాడంబర పార్లమెంటేరియన్‌గా, వంశపారంపర్యంగా లభించిన ఆస్తిని నిరుపేదలకు పంచిన గొప్ప మానవతా వాది సుందరయ్య అని పేర్కొన్నారు. అనంతరం పేదలకు భోజనం ప్యాకెట్లు పంపిణీ చేశారు.


ఘాటీ సెంటర్‌లో ఐక్యవేదిక నాయకుల ఆధ్వర్యంలో..

కరపలో..
కరప: మండలంలో కరప, నడకుదురు తదితర గ్రామాల్లో సీఐటీయు ఆధ్వర్యంలో భవన నిర్మాణ కార్మికులు, అంగన్‌వాడీలు, ఆశావర్కర్లు, వీఓఏలు, మిడ్డేమీల్ వర్కర్లు, కార్మిక, ఐక్య ఉద్యోగ సంఘాలు మేడే వేడుకలు నిర్వహించారు. స్థానిక పంచాయతీ కార్యాలయం నుంచి కార్మికుల ఐక్యత వర్ధిల్లాలంటూ తహసీల్దార్ కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించారు. కరపలో భవన నిర్మాణ కార్మికుల సంఘం అధ్యక్షుడు నక్కా సత్తిబాబు సీఐటీయూ జెండా ఆవిష్కరించారు. తర్వాత భవననిర్మాణ కార్మికుల భవనంవద్ద ప్రజాసంఘాల జిల్లా నాయకురాలు సీహెచ్ రమణి జెండా ఆవిష్కరించారు. సీఐటీయూ ప్రతినిధులు బి.రామ్‌ప్రసాద్, వేపకాయల సుబ్రహ్మణ్యం తదితరులు పాల్గొన్నారు.

అలాగే వేళంగిలో ఐఎఫ్‌టీయూ ఆధ్వర్యంలో ప్రగతిశీల భవననిర్మాణ కార్మిక సంఘం, పంచాయతీ వర్కర్స్ యూనియన్ మేడే నిర్వహించారు. భవన నిర్మాణ కార్మికుల సంఘం నాయకుడు గణేశుల శ్రీనివాస్ పంచాయతీ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు రాగుల రాఘవులు, సీపీఐ(ఎంఎల్) న్యూ డెమోక్రసీ ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా కమిటీ సభ్యులు గుబ్బల ఆదినారాయణమూర్తి, మేడపాటి గోపాలకృష్ణ, డి.ఎర్రియ్య. గూడుపు లోవరాజు తదితరలు పాల్గొన్నారు. తర్వాత కరపలో కూడా ఐఎఫ్‌టీయూ జెండాను ఎగురవేశారు.

నగరంలో..
కాకినాడ సిటీ: మేడే ఉత్సవాన్ని గురువారం స్థానిక సుందరయ్య భవన్‌లో సీపీఎం జిల్లా కార్యదర్శి కరణం ప్రసాదరావు పతాకావిష్కరణ చేశారు. జిల్లా నాయకుకులు దువ్వా శేషుబాబ్జీ, మేడే విశిష్టతను వివరించారు. కార్యక్రమంలో సీపీఎం నాయకులు కె.వీరబాబు, జి.బేబీరాణి, కేఎస్ శ్రీనివాస్, ఎం.రాజశేఖర్, వర్మ తదితరులు పాల్గొన్నారు. అనంతరం పుచ్చలపల్లి సుందరయ్య జన్మదినం సందర్భంగా ఆయన చిత్రపటానికి నివాళులర్పించారు. జీజీహెచ్ వద్ద, పర్లోవపేట మహాత్మా జ్యోతిబాపూలే కాలనీలో ఐఎఫ్‌టీయూ రాష్ట్ర ఉపాధ్యక్షులు జె.వెంకటేశ్వర్లు మే డే పతాకాన్ని ఆవిష్కరించారు. ఆంధ్రప్రదేశ్ రైతు కూలీ సంఘం, అఖిల భారత కార్మిక సంఘాల సమాఖ్య ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా కమిటీల ఆధ్వర్యంలో ఏఐటీఎఫ్టీయూ జెండాను పైల్లమ్మ తల్లి భవన నిర్మాణ కార్మిక సంఘం అధ్యక్షులు రాయుడు గోవిందు ఆవిష్కరించారు. జగన్నాథపురం ఘాటీ సెంటర్‌లో మహాత్మజ్యోతిబాపూలే, డాక్టర్ బీఆర్ అంబేద్కర్, బాబూ జగ్జీవన్ రామ్, కాన్షీరాం విగ్రహాల సముదాయం వద్ద దైవకృప ఆటో యూనియన్ ఓనర్స్ అండ్ డ్రైవర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో కార్మిక దినోత్సవాలు నిర్వహించారు. తూరంగి, సాంబమూర్తినగర్, దుమ్ములపేట, ముత్తానగర్, జగన్నాథపురం, గాంధీనగర్, భానుగుడి ప్రాంతాల్లో మేడే ఉత్సవాలను కార్మికసంఘాల నాయకులు, యూనియన్ల నాయకులు నిర్వహించారు.


తూరంగిలో అమరుల స్థూపం వద్ద నివాళులు


మేడే పతాకాన్ని ఆవిష్కరిస్తున్న ప్రసాదరావు


చీడిగలో..


రమణయ్యపేట ఏపీఐఐసీ కాలనీలో మే డే వేడుక


కరపలో సీఐటీయూ ఆధ్వర్యంలో..


వలసపాకల సుందరయ్య కాలనీలో సీఐటీయూ ఆధ్వర్యంలో మే డే వేడుక